సబ్‌కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న సిపిఎం నాయకులు

ఇళ్ల స్థలాలు, సాగుభూములివ్వండి

◆ నాసన్, బెల్ నిర్వాసితులకు పునరావాసం, ఉపాధి కల్పించాలి

◆ సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.ఇంతియాజ్

ప్రజాశక్తి - సోమందేపల్లి

పెనుకొండ రెవెన్యూ డివిజన్‌లో సాగు భూములు, ఇళ్ల స్థలాలు, నాసన్, బెల్ భూ నిర్వాసితులకు పునరావాసం సమస్యలను పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.ఇంతియాజ్ డిమాండ్ చేశారు. పేదలకు ఇళ్ల స్థలాలు, సాగు భూములు, నిర్వాసితులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పునవాసం ఇవ్వాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో పెనుకొండ సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఇంతియాజ్ మాట్లాడుతూ పెనుకొండ రెవెన్యూ డివిజన్ పరిధిలోని పెనుకొండ మండలం గొందిపల్లి, పెనుకొండ, రొద్దం మండలంలోని కోగిర, సోమందేపల్లి మండలంలోని సోమందేపల్లి, పందిపర్తి, గోరంట్ల మండలంలోని గోరంట్ల, పాలసముద్రం, చిలమత్తూరు మండలంలోని కోడూరు, లేపాక్షి మండలంలోని కొర్లకుంట గ్రామాల్లో దళితులు, బడుగు, బలహీన వర్గాలు, గిరిజన, ముస్లిం మైనారిటీలకు చెందిన నిరుపేదలు దశాబ్దాలు తరబడి ప్రభుత్వ అసైన్‌మెంట్ మిగులు భూముల్లో పంటలు సాగు చేస్తున్నారన్నారు. సాగులో ఉన్న రైతులకు పట్టాలు ఇవ్వాలని పలుమార్లు అధికారులను కోరినా ఎవరూ పట్టించుకోలేదన్నారు. ఇక ఇళ్ల స్థలాల కోసం పేదలు అనేకసార్లు అర్జీలు ఇచ్చినా పట్టించుకోవడం లేదన్నారు. చాలా ప్రాంతాల్లో పేదలు సిపిఎం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భూస్వాధీన ఉద్యమం నిర్వహించి ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకుని జీవిస్తున్నారన్నారని చెప్పారు. వీరికి నివేస స్థలం హక్కు పట్టాను అందించాలన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న నాసన్, బెల్ కోసం భూములు కోల్పోయిన భూ నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం 2019 సంవత్సరం జీవో నెంబర్ 350 మేరకు పునరావాసం ఇవ్వాల్సి ఉందన్నారు. ఇందులో కొన్నింటికి హైకోర్టు ఉత్తర్వులు ఉన్నాయన్నారు. ఈ సమస్యలపై ఇప్పటికే చాలా నెలలు తరబడి విజ్ఞప్తులను సిపిఎం, వ్యకాసం ఇచ్చామన్నారు. వీటిపై మరోమారు పరిశీలన చేసి నిర్వాసితులకు న్యాయం చేయాలని కోరారు. అనంతరం సబ్ కలెక్టర్ అపూర్వ భరత్‌కు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. వీటిని పరిశీలించి పేదలకు న్యాయం జరిగేలా త్వరలోనే చర్యలు తీసుకుంటామని సబ్‌కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న, జిల్లా సహాయ కార్యదర్శి గంగాధర్, జిల్లా కమిటీ సభ్యులు వెంకటరాముడు, నారాయణ, నాయకులు తిప్పన్న, పేదలు పాల్గొన్నారు.

174 రోజుల తర్వాత..!

◆ ఎట్టకేలకు నేడు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం

◆ కొత్త ప్రభుత్వంలో తొలిసారిగా...

◆ ప్రజా సమస్యలు చర్చకొచ్చేనా..!

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ప్రతి 90 రోజుల్లోపు ఒక్కసారైన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం జరగాల్సి ఉంది. ఉమ్మడి అనంతపురం జెడ్పీ సమావేశం మాత్రం 174 రోజుల తరువాత మంగళవారం నాడు జరగనుంది. పాలకవర్గం, అధికారుల మధ్యనున్న దూరం కారణంగా సమావేశాలు సవ్యంగా జరగలేదు. ఈ ఏడాది జూన్ 17వ తేదీన సర్వసభ్య సమావేశ జరిగింది. ఆ తరువాత మార్చిలోపు మరో సమావేశం జరగాల్సి ఉంది. రకరకాల కారణాలను చూపి సమావేశాన్ని నిర్వహించకుండా ఉంటూ వస్తున్నారు. ముఖ్య పరిపాలణాధికారిగా ఐఎఎస్ ఉన్నప్పటికీ జెడ్పీ సమావేశీల నిర్వహణ తీరులో మార్పు కనిపించలేదు. ఇతర జిల్లాల్లో ఎన్నికల సమయంలోనూ సర్వసభ్య సమావేశాలు జరిగాయి. అనంతపురం జిల్లాలో మాత్రం వాయిదాలు పడుతూనే వచ్చాయి.

సమస్యలు చర్చకొచ్చేనా..?

ఆరు మాసాల తరువాత జరుగుతున్న ఈ సమావేశంలోనైనా అన్ని రకాల సమస్యలకు చర్చకొస్తాయా లేక తూతూమంత్రంగానే ముగుస్తుందా అన్నది చూడాల్సి ఉంది. గత సమావేశ సమయంలో అంతా అప్పటి వైసిపి అధికారపార్టీకి చెందిన వారే సభ్యులుగా ఉంటూ వచ్చారు. ఒక జడ్పిటిసి మినహా అందరూ వైసిపి వారే ఉండేవారు. ఇక ఎంపిపిలు కూడా ఆ పార్టీవారే ఉండేవారు. ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ మినహా తక్కిన సభ్యులందరూ వైసిపికి చెందిన వారే ఉండేవారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్యేలు, ఎంపీలందరూ టిడిపికి చెందిన వారు గెలుపొందారు. ఇక జడ్పిటిసిలు, ఎంపిపిలు కూడా కొంత మంది వైసిపిని వీడి టిడిపిలో చేరారు. జెడ్పీలో ఇప్పటికి చూస్తే సభ్యుల్లో ఎక్కువ శాతం వైసిపికి చెందిన వారే ఉన్నారు. ఈ క్రమంలో జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం ఏ రకంగా జరుగనుందన్నది ఆసక్తికరంగా మారింది. ఈసారి మంత్రుల సంఖ్య కూడా పెరిగింది. గతంలో ఉషచరణ్ శ్రీ ఒక్కరే మంత్రిగా ఉండేవారు. ఇప్పుడు ముగ్గురు మంత్రులున్నారు. వీరిలో ఎవరెవరు మొదటి సమావేశానికి హాజరవుతారో చూడాల్సి ఉంది.

సమస్యలు అనేకం

ఉమ్మడి జిల్లాలో ప్రజా సమస్యలు అనేకమున్నాయి. ఒకవైపు అతిసార, మరోవైపు జ్వరాలతోపాటు సీజనల్ వ్యాధులు అధికంగానున్నాయి. ఆసుపత్రులు రోగులతో కిటకిటలాడుతున్నాయి. ఈ నేపథ్యంలో సీజనల్ వ్యాధుల నిర్మూలనకు తీసుకుంటున్న చర్యలు నామమాత్రంగానే ఉంటున్నాయి. కరువు పరిస్థితులు గతేడాది నుంచి కొనసాగుతూనే ఉన్నాయి. జూన్ ప్రారంభంలో మంచి వర్షాలు పడినప్పటికీ తరువాత నుంచి వర్షాభావమే కొనసాగుతోంది. అభివృద్ధి పనులు ఎక్కడివక్కడే అన్న చందంగా మారాయి. ఈ సమస్యల పరిష్కారానికి కొత్త ప్రజాప్రతినిధులు నేడు జరిగే జెడ్పీ సమావేశంలో ఏ రకంగా స్పందిస్తారో చూడాల్సి ఉంది.

డిఎల్‌పిఓ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న పంచాయతీ కార్మికులు

గ్రామ పంచాయతీ కార్మికుల ధర్నా

సోమందేపల్లి : పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్ ఆధ్వర్యంలో పెనుకొండ పట్టణంలోని డివిజనల్ పంచాయతీ కార్యాలయం వద్ద పరిగి గ్రామ పంచాయతీ కార్మికులు ధర్నా చేపట్టారు. రమేష్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులకు 7 నెలలు, గ్రీన్ అంబాసిడర్లకు 9 నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించడంతో పాటు కనీస సౌక ర్యాలు కల్పించాలని పరిగిలో వారం రోజులుగా సమ్మె చేస్తున్నా ఫలితం లేదన్నారు. దీంతో డిఎల్‌పిఓ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారన్నారు. స్పందించిన డిఎల్‌పిఓ శివనారాయణరెడ్డి ఈఓఆర్‌డి శ్రీధర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి అరుణ అక్కడికి పిలిపించి సిఐటియు నాయకులు, కార్మికుల సమక్షంలో చర్చలు జరిపారు. పది రోజుల్లోగా కార్మికులకు వేతనాలు చెల్లిస్తామని హామీ ఇవ్వడంతో కార్మికులు ధర్నా విరమించారు. ధర్నాలో సిఐటియు మండల కార్యదర్శి బాబావలి, నాయకులు తిప్పన్న, గ్రామపంచాయతీ కార్మికుల యూనియన్ నాయకులు మూర్తప్ప, రామంజి, కార్మికులు పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ కళాశాలల ఫీజులు ఖరారు

అనంతపురం : ఇంజినీరింగ్ కళాశాలల్లో 2024–25 విద్యా సంవత్సరానికి కళాశాల ఫీజులను రాష్ట్ర ప్రభుత్వం ఖరారు చేసిందని జెఎన్‌టియు ఇంజినీరింగ్ అధికారులు తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఇంజినీరింగ్ కళాశాలల ఫీజుల వివరాలు.. గుత్తి గేట్స్ – రూ.40వేలు, అనంతలక్ష్మి – రూ. 50,200, పివికెకె – రూ.40వేలు, ఎస్ఆర్ఐటి – రూ.49,100, రాప్తాడు ఎస్‌వి ఐటి – రూ.40వేలు, తాడిపత్రి సివి.రామన్ – రూ. 40వేలు, తాడిపత్రి ఇంజినీరింగ్ కళాశాలకు రూ. 52,400, పుట్టపర్తి సంస్కృతి – రూ.40వేలు, చిరంజీవి రెడ్డి ఇంజినీరింగ్ కళాశాలకు రూ. 40వేలుగా నిర్ణయించారు. ట్యూషన్, అఫిలియేషన్, మెడికల్, గేమ్స్ ఇతర ఖర్చులు ఇందులోకే వస్తాయని తెలిపారు. వసతి, రవాణా, మెస్, రీఫండబుల్ ఇతర ఫీజులు వీటిలో చేర్చలేదు.

11న మండల మీట్

గాండ్లపెంట : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 11వ తేదీ ఎంపీపీ జగన్మోహన్ అధ్యక్షతనన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కె.రామానాయక్ తెలిపారు. సమావేశానికి సర్పంచులు, ఎంపీటీసీలు, ఇతర సభ్యులు, అధికారులు తప్పక హాజరు కావాలన్నారు.

రేపు జాబ్‌మేళా

ధర్మవరం టౌన్ : పట్టణంలోని శ్రీనివాస పీజీ, డిగ్రీ కళాశాలలో టీవీఎస్, టీఎస్ ఆధ్వర్యంలో ఐసిఐసిఐ బ్యాంక్ ప్రతినిధులు ఈ నెల 10వ తేదీ మెగాజాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ ముసల్‌రెడ్డి తెలిపారు. 2022–24లో డిగ్రీ పూర్తి విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

గ్రంథాలయం ముందు దుకాణాలు తొలగించండి : సబ్ కలెక్టర్

పెనుకొండ టౌన్ : పట్టణంలోని గ్రంథాలయం ముందు ఏర్పాటు చేసిన దుకాణాలను వెంటనే తొలగించాలని సబ్ కలెక్టర్ అపూర్వభరత్ నగర పంచాయతీ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్‌ను ఆదేశించారు. సబ్ కలెక్టర్ సోమవారం గ్రంథాలయాన్ని సందర్శించి పుస్తకాలు, రికార్డులను పరిశీలించారు. ఆ సమయంలో గ్రంథాలయం ముందు భాగంలో ఏర్పాటు చేసిన దుకాణాలను గమనించి అడ్డుగా ఉన్నాయని వాటిని తక్షణం తొలగించాలని ఆదేశించారు. కమిషనర్ మాట్లాడుతూ గ్రంథాలయం ముందు అక్రమంగా వెలిసిన దుకాణాలను తొలగించాలని నోటీసులు ఇచ్చామన్నారు. గడువు లోపు తొలగించకపోతే తామే తొలగిస్తామని హెచ్చరించారు. వారి వెంట గ్రంథాలయ శాఖ అధికారి మహబూబ్‌బాషా, మున్సిపల్ రెవెన్యూ అధికారి రవి, టౌన్ ప్లానింగ్ అధికారి చంద్రశేఖర్ ఉన్నారు.

ప్రతి అర్జీకి పరిష్కారం చూపాలి

బత్తలపల్లి : ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందే ప్రతి ఆర్జీకి పరిష్కారం చూపాలని తహశీల్దార్ శివశంకర్ నాయక్ మండల అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు సమస్యలను పరిష్కారం కోరుతూ అర్జీలు తీసుకువస్తే వాటిని వెంటనే పరిష్కారం చూపాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో శివనాగప్రసాద్, ఏపీఎం సుదర్శన్ రాజు, మండల ఇంజనీర్ రమణయ్య. ట్రాన్స్ ఏఈ శివయ్య తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

సంపత్ హత్య కేసులో పోలీసుల నిర్లక్ష్యం

నిందితులను అరెస్టు చేయకపోతే ఎస్పీపై హైకోర్టుకెళ్తాం

అమలాపురం మాజీ ఎంపీ హర్షకుమార్

ప్రజాశక్తి-హిందూపురం

ఎన్ఎస్‌యుఐ జాతీయ కార్యదర్శి రాజ్‌సంపత్‌కుమార్ హత్య కేసులో ప్రధాన నిందితులైన కెసి.కృష్ణారెడ్డి, నాగార్జునరెడ్డిలను 24 గంటల్లో అరెస్ట్ చేయకపోతే జిల్లా ఎస్పీని నిందితుడిగా చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేస్తామని అమలాపురం మాజీ ఎంపీ హర్షకుమార్ హెచ్చరించారు. పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో సోమవారం హర్షకుమార్ సంపత్ తండ్రి రాజశేఖర్‌తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. భారత జాతీయ విద్యార్థి సమైక్య (ఎన్ఎస్‌యుఐ) జాతీయ కార్యదర్శి సంపత్ కుమార్ దారుణ హత్య కేసులో ప్రధాన నిందితులు న్యాయవాది కెసి. కృష్ణారెడ్డి, అతడి కుమారుడు నాగార్జునరెడ్డిలకు జిల్లా ఎస్పీ స్థాయి నుంచి స్థానిక పోలీసుల వరకూ కాపు కాస్తున్నారని ఆరోపించారు. సంపత్ హత్య జరిగి 40 రోజులు గడిచినా కేసును ఛేదించడంలో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. గతంలో సంపత్ కుటుంబాన్ని పరామర్శించడానికి వచ్చినప్పుడు నిందితులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేయగా ఆ సమయంలో కొందరిని పోలీసులు అరెస్టు చేశారు. అయితే ఇంత వరకూ ప్రధాన నిందితులైన కెసి.కృష్ణారెడ్డి, నాగార్జునరెడ్డిలను అరెస్టు చేయకపోవడం అనుమానాలకు తావిస్తోందని, దీనిపై పోలీసు శాఖ, ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సంపత్‌పై తప్పుడు కేసు నమోదు చేయగా అందులో అతను బెయిల్ తెచ్చుకొనే యత్నంలో ఉంటే కిరాతకంగా హత్య చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే బాలకృష్ణతో మాట్లాడానని, అతను జిల్లా ఎస్పీ తీరుపై కోపంగా ఉన్నారన్నారు. పోలీసులు ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసిన వెంటనే వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందించాలని అయితే రెవెన్యూ అధికారులు స్పందించకపోవడం దారుణమైన విషయమన్నారు. ఇకనైనా పోలీసులు నిర్లక్ష్యం వీడి కేసును ఛేదించాలన్నారు. అలాగే దళిత వర్గానికి చెందిన సంపత్ కుటుంబానికి కాంగ్రెస్‌పార్టీతో పాటు ప్రజాస్వామ్య వాదులందరూ అండగా నిలవాలని కోరారు.

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ హర్షకుమార్

'పురం'లో శాంతి స్థాపనకు ముందుకురావాలి

ఘనంగా ఇస్లామిక్ నూతన సంవత్సర వేడుకలు

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురంలో శాంతి స్థాపనకు ప్రతిఒక్కరూ ముందుకు రావాలని టిడిపి సీనియర్ నాయ కులు జెఈ.వెంకటస్వామి, ముస్లిం నగారా, ఆల్ ఇండియా టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ అధ్యక్షులు ఉమర్ ఫారూఖ్ ఖాన్ పిలుపునిచ్చారు. ఇస్లామిక్ నూతన సంవత్సర(మొహర్రం) వేడకలను సోమవా రం పట్టణంలో ముస్లింలు ఘనంగా నిర్వహించారు. రహమత్‌పురం డెయిరీ సర్కిల్‌లో ఆహ్‌లే సున్నతుల్ జమాత్ కమిటీ ఆధ్వర్యంలో మహబూబ్ దౌలా అధ్యక్షతన మొహర్రం ఇస్లామిక్ నూతన సంవత్సరం గుర్తుగా జెండా ఆవిష్కరించారు. ముఖ్య అతిథులుగా జెఈ.వెంకటస్వామి, ఉమర్ ఫారూఖ్ ఖాన్ హాజరై మాట్లాడారు. పట్టణంలో ఏటా ఇస్లామిక్ నూతన సంవత్సరం, మొహర్రం వేడులకను కుల మతాలకు అతీతంగా అందరూ కలిసిమెలిసి నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. కమిటీ అభివృద్ధి కోసం తమ వంతు సహకారం అందిస్తామన్నారు. అనంతరం మౌలానా ముక్తియార్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, మొహర్రం విశిష్టతను వివరించారు. అతిథులను సున్నీ జమాత్ తరపున ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సున్నీ జమాత్ కార్యదర్శి రెహ్మాన్, కోశాధికారి షబ్బీర్, ఇస్మాయిల్, ఆజాద్, బాబు, మున్నా, యుసుఫ్, నజీర్, హబీబ్, తదితరులు పాల్గొన్నారు.

ఇస్లామిక్ నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న ముస్లింలు

ఎంపిఇఒల సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే రాజు

ప్రజాశక్తి-మడకశిర

గతంలో పని చేసిన ఎంపిఇఒల సమస్యలు పరిష్కరించడంతో పాటు అన్ని విధాలుగా ఆదుకోవడానికి తమ వంతు కృషి చేస్తామని ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలిపారు. పట్టణంలోని ఆర్ అండ్ బి విశ్రాంతి భవనంలో సోమవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం ఎంపిఇఒలకు చాలా అన్యాయం చేసిందని, ఒక్క రూపాయి వేతనం పెంచకపోగా అన్ని అర్హతలు ఉన్నా రెగ్యులర్ చేయని దుర్మార్గ ప్రభుత్వం అన్నారు. కూటమి ప్రభుత్వం మీకు అన్ని విషయాల్లో తప్పకుండా న్యాయం చేస్తుందని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం దురుద్దేశంతో 156 మంది ఎంపిఇఒలను ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి చిత్తూరు జిల్లాకి ఓడీ బేస్‌పై పంపిందని, వారి ఓడీ బేస్ రద్దు చేయించి తిరిగి ఉమ్మడి అనంతపురం జిల్లాకు తీసుకొచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. త్వరలోనే ఎంపిఇఒల సంఘం సభ్యులను సిఎం చంద్రబాబు, వ్యవసాయ శాఖ మంత్రి దగ్గరికి తీసుకెళ్లి మాట్లాడించి తప్పకుండా న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీలను కలిసిన వారిలో రాష్ట్ర ఎంపిఇఒల సంఘం అధ్యక్షులు బసవరాజు, రాష్ట్ర కోశాధికారి పురుషోత్తంరెడ్డి, రాష్ట్ర అసోసియేట్ సెక్రటరీ అశోక్, జాయింట్ సెక్రటరీ తిప్పేస్వామి, ప్రశాంత్, అనంతపురం జిల్లా ఎంపిఇఒలు శైలజ, శిల్ప, స్రవంతి, మోహన్, ప్రశాంత్, మురళి, నాయక్ ఉన్నారు.

ఎన్టీఆర్ తాగునీటి పథకం పున:ప్రారంభం

ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సోమవారం పట్టణంలో వివిధ కార్యక్రమాలతో బిజీ బిజీగా గడిపారు. ముందుగా పట్టణంలోని ఆరేపేటలో నిర్వహిస్తున్న ఎన్టీఆర్ సుజల స్రవంతి రక్షిత తాగునీటి పథకాన్ని వారు పున:ప్రారంభించారు. స్థానిక వైఎస్ఆర్ సర్కిల్ నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకూ మున్సిపాలిటీ పరిధిలోని ప్రాంతాల్లో మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారం భించారు. మున్సిపాలిటీకి నూతనంగా వచ్చిన వాహనాన్ని ప్రారంభించారు. జూనియర్ కళాశాలలో గతంలో ఏర్పాటు చేసిన జిమ్‌ను ప్రారంభించారు. డిగ్రీ కళాశాలలో డీఎస్సీ అభ్యర్థుల కోసం ఉచిత కోచింగ్ సెంటర్ భవనాలను పరిశీలించారు. శివాలయంలో సతీ సమేతంగా కుంభాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్నారు. పట్టణంలోని ఆర్ అండ్ బి విశ్రాంతి భవనంలో పట్టు పరిశ్రమ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. అలాగే పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. వారి వెంట మండల కన్వీనర్లు మనోహర్, లక్ష్మీనారాయణ, కుంచితి ఒక్కలిగ రాష్ట్ర కన్వీనర్ వి.ఎం.పాండురంగప్ప, బేగార్లపల్లి రవికుమార్, తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే ఎంఎస్ రాజుకు వినతిపత్రం అందజేస్తున్న ఎంపిఇఒలు

సకాలంలో అర్జీలకు పరిష్కారం

ఇన్‌ఛార్జి కలెక్టర్ అభిషేక్ కుమార్

అర్జీలు స్వీకరిస్తున్న ఇన్‌ఛార్జి కలెక్టర్ అభిషేక్ కుమార్

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

వివిధ సమస్యలపై ప్రజలు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందించే అర్జీలకు సకాలంలో పరిష్కారం చూపాలని ఇన్‌ఛార్జి కలెక్టర్ అభిషేక్‌కుమార్ అధికారులను ఆదేశించారు. శ్రీసత్యసాయి కలెక్టరేట్‌లో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ ఎస్) కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి 207 వినతులను డిఆర్ఒ కొండయ్య, డిఆర్‌డిఎ పీడీ నరసయ్య, ఆర్డీవో భాగ్యరేఖ, గ్రామ సచివాలయాల నోడల్ అధికారి శివారెడ్డి తదితరులతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి కలెక్టర్ మాట్లాడుతూ సమస్యలు పరిష్కారం కావాలన్న ఉద్దేశంతో ఎన్నో వ్యయ ప్రయాసల కోర్చి ప్రజలు జిల్లా కేంద్రానికి వచ్చి అధికారులకు అర్జీలు ఇస్తుంటారన్నారు. అలాంటి వారి సమస్యల పరిష్కారంపై సంబంధిత అధికారులు దృష్టి సారించాలని తెలియజేశారు. వినతులను క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి, అర్జీదారుడు సంతప్తి చెందే విధంగా నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన దివ్యాంగులను గుర్తించి వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రావాల్సిన వివిధ పథకాల అమలుపై సమగ్ర నివేదికను సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుబ్బారావు, డ్వామా పీడీ విజయ ప్రసాద్, పరిశ్రమల శాఖ జీఎం చాంద్ బాషా, సిపిఒ విజయ్‌కుమార్, ఏపీఎంఐపి ఏడీ సుదర్శన్, గహ నిర్మాణ శాఖ పీడీ వెంకటరమణారెడ్డితో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

తెలుగుతమ్ముళ్ల వార్డుల పర్యటన

సోమందేపల్లి : బిసి సంక్షేమం, చేనేత జౌళి శాఖల మంత్రి సవిత ఆదేశాల మేరకు సోమవారం టిడిపి పట్టణ అధ్యక్షులు శ్రీరాములుయాదవ్, మహిళా అధ్యక్షురాలు రమణమ్మ ఆధ్వర్యంలో నాయకులు పెనుకొండ నగర పంచాయతీ పరిధిలోని పలు వార్డుల్లో పర్యటించారు. వారు ప్రజల సమస్యలను గుర్తించి సంబంధింత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. అలాగే సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా సిఎం చంద్రబాబు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. వారి వెంట కౌన్సిలర్ గిరి, మాజీ సర్పంచి అశ్వర్థనారాయణ, జప్రుల్లాఖాన్, త్రివేద, బాబుల్‌రెడ్డి, నరేంద్ర, నారాయణనాయక్, చంద్రకాంతమ్మ, కె.నంజుండ, స్టుడియో సూరి, కోమటి నంజప్ప, సుబ్రహ్మణ్యం, అస్లాం, వలిపీరా, బర్కత్, కరికెరె ఖన్నా, ఆంధ్రూస్, గోపాల్, శ్రీదేవి, సాయి, రమేష్ ఉన్నారు.

గ్రామాల్లో చిచ్చుపెట్టొద్దు : టిడిపి

రొద్దం : దళితులపై దాడులు చేసిన ఘనత వైసిపికే చెల్లుతుందని, ఇకనైనా వ్యక్తిగత గొడవలను పార్టీ లకు ఆపాదించడం మానుకోవాలని మాజీ జడ్పిటిసి చిన్నప్పయ్య, టిడిపి సీనియర్ నాయకుడు మాధవ నాయుడు, రామకృష్ణ మాజీ మంత్రి ఉషశ్రీచరణ్‌కు సూచించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో సోమవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాజీ మంత్రి ఉషశ్రీచరణ్ ఆదివారం కంచి సముద్రం వెళ్లి టిడిపిపై చేసిన ఆరోపణలను ఖండించారు. కంచిసముద్రం గ్రామంలో దళితుల మధ్య జరిగిన చీటీల గొడవను టిడిపిపై రుద్దడం సమంజసం కాదన్నారు. ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో చిచ్చు పెట్టవద్దని, చిన్న చిన్న సమస్యలను రాద్ధాంతం చేయవద్దని సూచించారు. కంచి సముద్రంలో జరిగిన గొడవకు సంబంధించి పోలీసులు ఇప్పటికే ఇరు వర్గాలపై కేసులు నమోదు చేశారన్నారు. రెండు వర్గాలను తప్పకుండా రాజీ చేస్తామని తెలిపారు. వ్యక్తిగత గొడవలను పార్టీలకు ఆపాదించి ప్రజలను రెచ్చగొట్టడం తగదన్నారు. సమావేశంలో నాయకులు నాగేంద్ర, చెన్నకేశవులు, పవన్, తదితరులు పాల్గొన్నారు.

కెజిబివి విద్యార్థినులకు అవగాహన

పుట్టపర్తి రూరల్ : పుట్టపర్తి మండల పరిధిలోని జగరాజు పల్లి కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో పుట్టపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆర్‌బిఎస్‌కె ప్రోగ్రాం అధికారి డాక్టర్ నివేదిత విద్యార్థినుల ఆరోగ్యము గురించి విచారించారు, పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో సామాజిక ఆరోగ్య అధికారి నగేష్, కెజిబివి ప్రిన్సిపల్ నాగ సుప్రజ, జిల్లా ఎపిడమిక్ ఆరోగ్య కార్యకర్త అజీజ్ ఖాన్, కార్యకర్త ప్రమీల, జయమ్మ ఆశా కార్యకర్త జ్యోతి పాల్గొన్నారు.

ఎంపీని కలిసిన డీఎస్పీ

సోమందపల్లి : పెనుకొండ పట్టణంలోని హిందూపురం ఎంపీ కార్యాలయంలో సోమవారం డీఎస్పీ బాబ్‌జాన్‌సైదా ఎంపీ బికె.పార్థసారధిని మర్యాదపూర్వకంగా కలిశారు. డీఎస్పీ ఎంపీకి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. డీఎస్పీ వెంట కార్యాలయం సిబ్బంది ఉన్నారు.

ఎంపీ బికె పార్థసారధికి శుభాకాంక్షలు తెలుపుతున్న డీఎస్పీ బాబ్‌జాన్ సైదా

సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న 25వ వార్డు టీడీపీ ఇన్‌ఛార్జి

ప్రతిసమస్యనూ పరిష్కరించాలి

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

సచివాలయానికి వచ్చే ప్రతి సమస్యను పరిష్కరించేవిధంగా చూడాలని 25వ వార్డు టీడీపీ ఇన్‌ఛార్జి భీమనేని ప్రసాద్‌నాయుడు సిబ్బందికి సూచించారు. పట్టణంలోని 25వ వార్డు సచివాలయంలో సిబ్బందితో ఆయన సోమవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు వివిధ పనుల నిమిత్తం సచివాలయానికి వస్తుంటారని వారిని సచివాలయ చుట్టూ తిప్పకుండా వెంటనే సమస్యలు పరిష్కరించేలా చూడాలన్నారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వం అందించే పథకాలను అర్హులకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.

సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజాశక్తి - ముదిగుబ్బ

మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, భవన నిర్మాణ కార్మికులు సోమవారం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో 40 లక్షల పైగా భవన నిర్మాణ కార్మికులు ఉపాధి పొందేలా ఉచితంగా ఇసుక ప్రవేశ పెట్టడాన్ని హర్షిస్తూ మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ కరణం ప్రభాకర్, క్లస్టర్ ఇన్‌ఛార్జి తుమ్మల మనోహర్, పతిరెడ్డి, చికెన్ తిరుపాల్, గడ్డం మోహన్, వెంకటపతి, ఆంజనేయులు,రామయ్య, ఉత్తమ నాయుడు, భవన నిర్మాణ కార్మికులు పెద్ద బాబావలి, గోగుల రమణ, వెంకటనారాయణ, చిన్న రాజు, పవన్, రమణ యాదవ్, హైదర్ వలీ, కృష్ణ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమాలకు తావులేకుండా ఇసుక పంపిణీ చేయాలి

ప్రజాశక్తి - బత్తలపల్లి

ఉచిత ఇసుక విధానం అమలులో ఆక్రమాలకు తావులేకుండా పంపిణీ సజావుగా సాగాలని ధర్మవరం ఆర్డీవో వెంకటశివరామిరెడ్డి ఆదేశించారు. సోమవారం మండలంలోని నల్లబోయనపల్లి సమీపంలోని ఇసుక స్టాక్‌పాయింట్‌ను స్థానిక తహశీల్దార్ శివశంకర్ నాయక్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన స్టాక్‌పాయింట్ నిర్వహకులతో మాట్లాడుతూ లబ్దిదారులకు ఇసుక సజావుగా చేరేవిధంగా చూసుకోవాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు టన్ను ఇసుక కేవలం రూ.277లకు ఇవ్వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నారాయణస్వామి, పోలీసులు పాల్గొన్నారు.

సమస్యలు తలెత్తనివ్వొద్దు

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

శ్రీ సత్యసాయి జిల్లాలో జరిగే మొహరం వేడుకల్లో ఎలాంటి ఘర్షణలు గొడవలు చోటు చేసుకోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ మాధవరెడ్డి పోలీసులను ఆదేశించారు. సోమవారం కదిరి సబ్ డివిజన్‌లోని తలుపుల పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి పెండింగ్ కేసులపై ఆరా తీశారు. . ఎవరైనా అల్లర్లు, విధ్వంసాలకు పాల్పడితే చట్టపరంగా గట్టి చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు.

నేడు డయల్ యువర్ డిఎం

ధర్మవరం టౌన్ : ధర్మవరం ఆర్టీసీ డిపోలో మంగళవారం డయల్ యువర్ ప్రోగ్రాం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ సత్యనారాయణరావు తెలిపారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సాయంత్రం 4గంటల నుండి 5గంటల వరకు ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. పట్టణ గ్రామీణ ప్రాంతప్రజలు 9959225859 నెంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదులు, సలహాలు తెలియజేయాలని ఆయన కోరారు.

కదిరి ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తాం : ఎమ్మెల్యే

హంద్రీనీవా కాలువను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

ప్రజాశక్తి - కదిరి టౌన్

కదిరి ప్రాంతానికి కృష్ణా జలాలు తీసుకొచ్చి రైతాంగానికి సాగు నీరు అందించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. కదిరి రూరల్ మండలం పట్నం వద్ద కుప్పం బ్రాంచ్ కెనాల్ నుండి పుంగనూరు బ్రాంచ్ కెనాల్ కు నీరు తరలించే ఆక్వడెక్ట్ బ్రిడ్జిని ఆయన సోమవారం పరిశీలించారు. అక్కడి నుండి తలుపుల మండలం లో హంద్రీనీవా సుజల స్రవంతి పథకం కింద ఆగిపోయిన కాలువ పనులను, అక్కడక్కడ బ్రిడ్జి నిర్మాణం పనులను, టన్నెల్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టిడిపి వ్యవస్థాపకులు, మాజీ సిఎం నందమూరి తారకరామారావు మానస పుత్రిక హంద్రీనీవా సుజల స్రవంతి పథకంలోని పనులను గత టీడీపీ ప్రభుత్వ హయాంలో పూర్తి చేసి కుప్పంకు నీరు తరలించామని గుర్తు చేశారు. అనంతరం 2019 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన వైసిపి పుంగనూరు బ్రాంచ్ కెనాల్ ద్వారా కదిరి నుండి తలుపుల మండలం, నంబుట పులకుంట మండలానికి నీరు అందించే కాలువల పనులు పూర్తి చేయలేదన్నారు. దీంతో నేటికి ఈ మండలాలకు నీరివ్వని పరిస్థితి దాపురించిందన్నారు. ఆగిపోయిన పనులకు సంబంధించి వెంటనే అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేసి అసంబద్ధంగా ఆగిపోయిన పనులు త్వరితగతిన పూర్తి చేసి ఈ ప్రాంతానికి నీరు తరలించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎన్‌ఎస్ పెనుకొండ డీఈ, ఏఈలు, జేఈలు టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైసిపి హయాంలో భవన నిర్మాణ రంగం నిర్వీర్యం: వైసిపి ప్రభుత్వ హయాంలో భవన నిర్మాణ రంగం నిర్వీర్యం అయిందని వైసిపి నాయకులు సహజ వనరులను అడ్డగోలుగా కొల్లగొట్టి ప్రజా సంపదను అక్రమంగా దోచేసారని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ విమర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతంలో అప్పటి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మైన్స్, ఇసుక, వైన్స్ పైన రూ. 3 వేల కోట్లు అక్రమంగా సంపాదించారని ఆరోపించారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజు నుండి భవన నిర్మాణ కార్మికులతో పాటు అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన ఆ హామీ మేరకు ఉచిత ఇసుక విధానం అమలులోకి తేవడంతో కార్మికులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పుల్లారెడ్డి, టీడీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ

ప్రజాశక్తి-హిందూపురం

రోడ్డు ప్రమాదాలపై వాహన చోదకులు అప్రమత్తంగా ఉండాలని అదనపు జిల్లా జడ్జి కం పల్లె శైలజ సూచించారు. సోమవారం స్థానిక అదనపు జిల్లా కోర్టు ఆవరణలో జరిగిన న్యాయవిజ్ఞాన సదస్సులో సీనియర్ సివిల్ జడ్జి శ్రీధర్, జూనియర్ సివిల్ జడ్జి రాజ్యలక్ష్మి లతో కలిసి అదనపు జిల్లా జడ్జి పాల్గొని మాట్లాడారు. ప్రతి వాహన చోదకుడు రోడ్డు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. ముఖ్యంగా మైనర్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలను నడిపేందుకు అవకాశం ఇవ్వకూడదన్నారు. ప్రతి వాహన చోదకుడు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్‌ను పొందడంతో పాటు ఆ వాహనానికి ఎప్పటికప్పుడు బీమా సౌకర్యం కల్పించాలన్నారు. చట్ట పరిధిలో ఉన్న రోడ్డు ప్రమాదాల అంశాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీపీ ఇందాద్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజశేఖర్, ఏపీపీ సుహాసిని, న్యాయవాదులు సుదర్శన్, నాగరాజు రెడ్డి, సిద్ధు, సత్యనారాయణ, సంతోషి కుమారి, వివిధ న్యాయస్థానాల ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-హిందూపురం

ప్రభుత్వ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి, పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి సహకరించాలని ఎస్‌ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాబావలి డిమాండ్ ఏశారు. సోమవారం పట్టణంలోని ఇందిరాపార్క్ వద్ద ఎస్‌ఎఫ్ఐ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బాబావలి మాట్లాడుతూ 7 నెలలుగా పెండింగ్ లో ఉన్న సంక్షేమ హాస్టల్స్ మెస్, కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రస్తుతం పెరిగిన ధరలకు అనుకూలంగా మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, శిథిలావస్థలో ఉన్న సంక్షేమ హాస్టల్స్ భవనాలను మరమ్మతులు చేయించాలని కోరారు. విద్యార్థుల సౌకర్యార్థం హాస్టల్లో ట్యూటర్స్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. హాస్టళ్లలో నెలకొన్న సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనలకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్ఐ నాయకులు చంద్రశేఖర్, తరుణ్, జస్వంత్, మణికంఠ, ఇంతియాజ్, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు : పరిటాల శ్రీరామ్

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

ధర్మవరం పట్టణంలో ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు 40వేల కుటుంబాలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించడమే తమ లక్ష్యమని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి పరిటాలశ్రీరామ్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో టీడీపీ ముఖ్య నాయకులతో పరిటాల శ్రీరామ్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో గత ఐదేళ్లగా అపరిష్కృతంగా ఉన్న పనులను తక్షణమే గుర్తించి అధికారులతో చర్చించి పనులు త్వరగా పూర్తీ అయ్యేలా కృషిచేయాలని సూచించారు. పట్టణంలోని ఉన్న సమస్యలను పరిష్కరించడానికి పట్టణ టీడీపీ నాయకులకు ప్రత్యేక బాధ్యతలు అప్పగించారు. నెలాఖరిలోగా ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. అదేవిదంగా అనర్హులకు ఇస్తున్న సామాజిక పింఛన్లను తక్షణమే గుర్తించి వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి అర్హులకు న్యాయం చేసే విధంగా చొరవ తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జడ్పీ మాజీ వైస్‌ఛైర్మన్ చిగిచెర్ల ఓబిరెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కమతంకాటయయ్య, పట్టణ అధ్యక్షుడు పరిశేసుధాకర్, నాయకులు సందారాఘవ, జింకాపురుషోత్తం, చింతలపల్లిమహేశ్ చౌదరి, పణికుమార్, భీమనేని ప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

నాయకులతో సమావేశమైన పరిటాల శ్రీరామ్

ఓఎస్డీని కలిసిన ధర్మవరం వాసులు

ప్రజాశక్తి - దర్మవరం టౌన్

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఓఎస్డీ మధుసూదనను ధర్మవరానికి చెందిన అరిగెల భాస్కర్, అరిగెల సురేశ్ మర్యాదపూర్వకంగా కలిశారు. విజయవాడలో ఓఎస్టీ మధుసూదన్ స్వగృహంలో మధుసూదనను కలసి శాలువా కప్పి పుష్పగుచ్చాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ధర్మవరం, అనంతపురం ప్రాంతాలలో ఆర్డీవోగా పనిచేసి ప్రజలు మన్ననలను పొందారని, ఇలాంటి గుర్తింపు ఉన్న మధుసూదనను ఉపముఖ్యమంత్రికి ఓఎస్టీగా నియమించడం అభినందనీయమని అరిగెల బాస్కర్, అరిగెల సురేశ్ అన్నారు.



ఓఎస్డీని కలిసిన ధర్మవరం వాసులు

ఇసుక రీచ్ పరిశీలన

ముదిగుబ్బ : మండల పరిధిలోని ఉప్పలపాడు ఇసుక రీచ్‌ను మైనింగ్ ఏడీ రామ్మోహన్ రావు సోమవారం పరిశీలించారు. రీచ్‌లో ఇసుక నిల్వ, సరఫరా తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సరస్వతి, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి - చిలమత్తూరు

పారిశుధ్య పనులపై నిర్లక్ష్యం తగదని పెనుకొండ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్ అన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం మండల పరిధిలోని టేకులోడు గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేశారు. రోడ్డుపై మురుగునీరు, రోడ్డుకు ఇరువైపులా, ఇళ్లముందు పిచ్చిమొక్కలు ఉండటాన్ని గమనించిన సబ్ కలెక్టర్ వాటిని వెంటనే తొలిగించాలని సూచించారు. మురికి కాలువలు లేని చోట మురుగునీరు రోడ్డుపై నిల్వ ఉండకుండ తగిన చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓ రామ్‌కుమార్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌డిఓ సమత, డిఎల్‌పిఓ వీరసేన నారాయణ రెడ్డి, తహశీల్దార్ భాగ్యలత, ఈవోఆర్డీ ఈశ్వరయ్య, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించుకుందాం

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

బార్ అసోషియేషన్లో నెలకొన్న సమస్యలన్నింటిని అందరి సహకారంతో పరిష్కరించుకుందామని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి పరిటాలశ్రీరామ్ పేర్కొన్నారు. సోమవారం బార్ అసోషియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు పరిటాలశ్రీరామ్‌ను సన్మానించారు. అనంతరం పలు సమస్యలను న్యాయవాదులు పరిటాలశ్రీరామ్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో రానున్న కాలంలో సమస్యలను అందరి సహకారంతో పరిష్కరించేవిదంగా ముందుకెళ్తానని పరిటాలశ్రీరామ్ అన్నారు.

నేరాలు ఘోరాలు

రైలు ఢీ కొని వృద్ధుడు మృతి

మృతుడు హత్య కేసులో నిందితుడు

ప్రజాశక్తి బత్తలపల్లి

మద్యం తాగేందుకు పింఛన్ డబ్బులు ఇవ్వలేదని భార్యను హత్య చేసిన కేసులోని నిందితుడు సోమవారం రైలు ఢీ కొని మృతి చెందాడు. ధర్మవరం రైల్వే పోలీసులు తెలిపిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని తంబాపురం గ్రామానికి చెందిన లక్ష్మమ్మను ఆమె భర్త లక్ష్మన్న ఈ నెల 6వ తేదీన మద్యం మత్తులో పింఛన్ డబ్బులు ఇవ్వలేదని రోకలి బండతో బాది హత్య చేశాడు. ఆ రోజు నుంచి పరారీలో ఉన్న లక్ష్మన్న కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో సోమవారం ధర్మవరం చిన్నేకుంటపల్లి రైల్వే స్టేషన్ల మధ్య రాత్రి తిరుపతి పాసెంజర్ రైలు ఢీ కొని గుర్తుతెలియని వ్యక్తి ధర్మవరం రైల్వే పోలీసులు గుర్తించారు. అతని మృతదేహాన్ని సోషల్ మీడియాలో షేర్ చేశారు. అయితే మృతుడు లక్ష్మన్నగా ఆ గ్రామస్తులు గుర్తించారు. ఈ మేరకు రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

బొలెరో బోల్తా... 16 మందికి గాయాలు

ప్రజాశక్తి - బత్తలపల్లి

మాల్యవంతం నుండి తాడిమర్రి వెళ్లే రహదారిపై సోమవారం సాయంకాలం బొలెరో వాహనం బోల్తా పడడంతో అందులోని 16 మంది కూలీలకు గాయాలయ్యాయి. వీరిలో నలుగురు పరిస్థితి విషమంగా ఉంది. పోలీసులు బాధితులు తెలిపిన వివరాల మేరకు తాడిమర్రి మండలం నారసింహపల్లి గ్రామానికి చెందిన 16 మంది కూలీలు బొలెరో వాహనంలో చీనీ కాయల కోతకోయడానికి నార్పల మండలానికి వెళ్లారు. పని ముగించుకుని సాయంకాలం అదే వాహనములో స్వగ్రామానికి వస్తుండగా మాల్యవంతం నుండి తాడిమర్రికి వెళ్లే ప్రధాన రహదారిలో ప్రమాదం సంభవించింది. పెట్రోల్ బంక్‌లో నుండి వస్తున్న కారును తప్పించే ప్రయత్నంలో బొలెరో వాహనం రహదారిపై బోల్తా పడింది. ఈ ప్రమాదంలో 16 మందికి గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను బత్తలపల్లి ఆర్డీటీ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో ధరణి, ధనలక్ష్మి, నాగేంద్రమ్మ, వీరనారమ్మల పరిస్థితి విషమంగా ఉండడంతో అనంతపురం ఆస్పత్రికి తరలించారు. మరికొందరు ఆర్డీటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలిసిన వెంటనే ఎస్ఐ పి.శ్రీనివాసులు ఆసుపత్రికి వెళ్లి ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు.

గాయపడ్డ వారికి మెరుగైన వైద్యం అందించండి : మండలంలోని మాల్యవంతం సమీపాన సోమవారం సాయంకాలం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని రాష్ట్ర విద్యా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సూచించారు. ప్రమాద విషయాన్ని కూటమినేతలు మంత్రి సత్య కుమార్ యాదవ్ దృష్టికి తీసుకువెళ్లారు. మంత్రి సూచనల మేరకు కార్యాలయ సిబ్బంది హరీష్,డోలా రాజారెడ్డి,టిడిపి నాయకులు తళ్ళూరు సతీష్ కుమార్, ఆకులేటి వీరనారప్ప తదితరులు ఆర్డీటీ ఆసుపత్రికి వెళ్లి గాయపడ్డ వారిని పరామర్శించారు. గాయపడ్డ వారికి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు మంత్రి సూచించినట్లు వారు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - బత్తలపల్లి

అనంతపురం-కదిరి జాతీయ రహదారిపై మండల పరిధిలోని ఈదుల ముష్టూరు క్రాస్ వద్ద సోమవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందాడు. బత్తలపల్లి పోలీసులు తెలిపిన సమాచారం మేరకు బత్తలపల్లి మండలం ఈదుల ముష్టూరు గ్రామానికి చెందిన సాకే లక్ష్మీనారాయణ ఆర్డీటి ఫీల్డ్ కార్యాలయంలో గత ఆరు సంవత్సరాలుగా సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తున్నారు. విధుల్లో భాగంగా సోమవారం తెల్లవారుజామున టీవీఎస్ ఎక్స్‌ఎల్ వాహనంలో బత్తలపల్లికి వస్తున్నాడు. గ్రామంలో నుంచి జాతీయ రహదారిపైకి చేరుకొని రోడ్డు క్రాస్ చేస్తుండగా, అనంతపురం నుంచి మదనపల్లికి వెలుతున్న కారు లక్ష్మీనారాయణ ద్విచక్రవాహనాన్ని ఢీ కొంది. ప్రమాదంలో ద్విచక్రవాహనం దాదాపు వంద అడుగుల దూరంలో ఎగిరిపడింది. ఈఘటనలో లక్ష్మీనారాయణ గాలిలో ఎగిరిపడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. మృతునికి భార్య నారాయణమ్మతో పాటు ఇద్దరు కుమార్తెలు. ఇద్దరు కుమారులు ఉన్నారు.

విద్యుత్‌షాక్‌తో వ్యక్తి .....

ప్రజాశక్తి - నల్లచెరువు

మండలకేంద్రానికి చెందిన వ్యక్తి విద్యుత్‌షాక్‌తో సోమవారం మృతిచెందాడు. గ్రామానికి చెందిన హరి (45) సోమవారం పూలకుంట రోడ్డులో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రమాదవశాత్తు తగిలాడు. దీంతో షాక్‌కు గురై మృతిచెందాడు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

దాడులపై ఎస్పీకి ఫిర్యాదు

పుట్టపర్తి రూరల్ : ఎన్నికల ఫలితాల అనంతరం పుట్టపర్తి నియోజకవర్గంలో వైసిపి నాయకులు, కార్యకర్తలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి కోరారు. ఈ మేరకు ఆయన సోమవారం శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ మాధవరెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యేతో పాటు పుట్టపర్తి ఎంపీపీ రమణారెడ్డి, బుక్కపట్నం ఎంపీపీ శ్రీధర్ రెడ్డి, మండల కన్వీనర్ రంగారెడ్డి, మాజీ మండల కన్వీనర్ గంగాధర్‌తో కలసి ఎస్పీ కార్యాలయంలో ఎస్పీకి వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా వైసిపి నాయకులు, కార్యకర్తలకు చెందిన వ్యవసాయ పంపు చెట్లు, డ్రిప్పు పరికరాలు, మోటార్లు, స్టార్టర్లు, తదితర వ్యవసాయ పరికరాలను ధ్వంసం చేస్తున్నారని, వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

బోలేబాబాను అరెస్టుచేయాలి

ధర్మవరం టౌన్ : ఉత్తరప్రదేశ్‌లోని హత్రాస్ తొక్కిసలాటలో 125 మంది అమాయకులు మృతిచెందారని అందుకు కారకులైన బోలేబాబాను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించేలా చూడాలని జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధానకార్యదర్శి డాక్టర్ ఆదిశేషు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జూలై 2వతేదీన బోలేబాబా ప్రవచనాలు వినడానికి ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్తాన్ రాష్ట్రాల నుండి దాదాపు 2లక్షల మంది హాజరయ్యారన్నారు. ప్రవచనాల ముగింపు తరువాత జరిగిన తోపులాటలో 125 మంది మరణించగా మరో 200 మంది ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారన్నారు.

ఎంహెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డు-2024

ఎంట్రీలకు ఆహ్వానం

ప్రియమైన మిత్రులారా!

ప్రజాశక్తి దిన పత్రిక వ్యవస్థాపక సంపాదకులు మోటూరు హనుమంతరావు స్మృత్యర్థం పాత్రికేయ రంగంలో ఉత్తమ కృషి చేసిన జర్నలిస్టులను సత్కరించేందుకు ఎంహెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డును నెలకొల్పి రెండు దశాబ్దాలు దాటింది. కోవిడ్ కాలం మినహా ప్రతి యేటా క్రమం తప్పకుండా ఈ పురస్కారాన్ని ప్రజాశక్తి సాహితీ సంస్థ అందజేస్తూ వస్తున్నది. 2024 సంవత్సరానికి ఉత్తమ జర్నలిస్టు అవార్డు కోసం ఎంట్రీలను ఆహ్వానిస్తున్నది. సీనియర్ పాత్రికేయులు తెలకపల్లి రవి అధ్యక్షతన నాగార్జున యూనివర్సిటీ జర్నలిజం విభాగం అధిపతి ప్రొఫెసర్ జి అనిత, సీనియర్ జర్నలిస్టు నల్లి ధర్మారావుతో కూడిన త్రిసభ్య కమిటీ ఈ ఏడాది అవార్డు కోసం ఏదేని అంశంపై మానవాసక్తికర వార్తా కథనాలను ఎంట్రీలుగా ఆహ్వానించాలని నిర్ణయించింది. 2023 మే 1నుంచి 2024 జూన్ 18వ తేదీ వరకు తెలుగు దిన పత్రికల్లో ప్రచురితమైన మానవాసక్తికర కథనాలను మాత్రమే పంపాలి. ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన జర్నలిస్టులు ఎంట్రీలు పంపవచ్చు. ఎంట్రీతోపాటు ఇది నా సొంత రచన, ఎవరినీ అనుకరించినది కాదు అని స్వీయ ధ్రువీకరణ పత్రం జతచేసి పంపాలి. ఒక వ్యక్తి రెండు కథనాలకు మించి పంపకూడదు. తమ దృష్టికి వచ్చిన ఇతరుల కథనాలను ఎవరైనా సూచించవచ్చు కూడా. ప్రజాశక్తి సంస్థ జర్నలిస్టులు ఈ విభాగంలో పంపనవసరం లేదు. ఎంట్రీలు 2024 జులై 18 నాటికల్లా మాకు అందేట్లు చూడాలి. కవర్‌పై 'ఎం హెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డు-2024 కోసం' అని స్పష్టంగా పేర్కొనాలి. ఇ-మెయిల్ ద్వారా కూడా పంపవచ్చు. అవార్డు విజేతకు 2024 ఆగస్టులో జరిగే ఎంహెచ్ స్మారకోపన్యాస సభలో జ్ఞాపిక, రూ.10 వేలు నగదు ఇచ్చి సముచిత రీతిలో సత్కరించడం జరుగుతుంది.

ఎంట్రీలు పంపాల్సిన చిరునామా

ప్రజాశక్తి సాహితీ సంస్థ,
ప్రజాశక్తి భవనం, అమరారెడ్డి కాలనీ,
తాడేపల్లి, గుంటూరు జిల్లా,
పిన్‌కోడ్-522501, ఇ మెయిల్
అడ్రస్: psmhaward@gmail.com

కార్యదర్శి

(ఎంవిఎస్ శర్మ)
ప్రజాశక్తి సాహితీ సంస్థ

ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి

ధర్మవరంలో వైఎస్ఆర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

హిందూపురంలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న దీపికా వేణురెడ్డి

ప్రజాశక్తి విలేకరులు

గాండ్లపెంటలో వైసిపి నాయకులు వైఎస్ఆర్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. వైఎస్ఆర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జగన్మోహన్ వైసీపీ మండల కన్వీనర్ జి రవీందర్ రడ్డి వైసీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. కొత్తచెరువులోని రోడ్ల కూడలిలో వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాయత్రి రెడ్డప్ప రెడ్డి, మేజర్ పంచాయతీ సర్పంచ్ రాధా నాగరాజు, జడ్పిటిసి గంగాదేవి, వైసీపీ నాయకులు వాల్మీకి శంకర్, ముద్దల భాస్కర్, సోమశేఖర్ రెడి తదితరులు పాల్గొన్నారు ధర్మవరంలోని పీఆర్టీ సర్కిల్లో పట్టణంలో ఆయా వార్డుల కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుర్రం శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్లు చందమూరి నారాయణరెడ్డి, మాసపల్లి సాయికుమార్, కోటిరెడ్డి బాలిరెడ్డి, సీవీ నారాయణరెడ్డి, ఉడుముల రాము తదితరులతో పాటు ఆయా వార్డుల కౌన్సిలర్లు, వార్డు ఇన్‌ఛార్జులు తదితరులు పాల్గొన్నారు. బత్తలపల్లిలో వైఎస్ఆర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బగ్గిరి త్రివేణి, వైసిపి మండల కన్వీనర్ జయరామిరెడ్డి, ఉపాధ్యక్షులు కోటి సురేష్, మాజీ కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ముదిగుబ్బలోని మలక వేముల క్రాస్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఇందుకూరు నారాయణరెడ్డి, శ్రీనాథ్ గౌడ్, సర్పంచి రమణ తదితరులు పాల్గొన్నారు. పుట్టపర్తి పట్టణంలోనికోట కాంప్లెక్స్ లో వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకుడు కోటా సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పేద మహిళలకు వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అదే విధంగా పుట్టపర్తి మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబులపతి ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి లోని వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అర్బన్, రూరల్ కన్వీనర్లు బీడుపల్లి రంగారెడ్డి, నరసారెడ్డి,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. హిందూపురంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతిని నిర్వహించారు. నియోజక వర్గ వైసిపి ఇన్‌చార్జ్ దీపిక వేణురెడ్డి పరిగి బస్టాండ్ లో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్లు జబివుల్లా, బలరామిరెడ్డి, వైసిపి నాయకులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పార్లమెంట్ ఇన్‌చార్జ్ సమద్ షాహీన్, పట్టణ అధ్యక్షులు జమీల్, నాయకులు తిరుపాల్, సద్రుల్లా, సంజీవప్ప, ఆయాజ్, వెంకటేష్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి సందర్భంగా సోమవారం ఇడుపులపాయలోని వైఎస్ఆర్ ఘాట్ వద్ద వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి, వైఎస్.విజయమ్మ, వైఎస్.భారతితో కలిసి మాజీ మంత్రి, పెనుకొండ నియోజక వర్గ ఇన్‌ఛార్జి కెవి.ఉషశ్రీచరణ్ నివాళులర్పించారు. ఉషశ్రీచరణ్ వైఎస్ఆర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం జగన్‌తో ఉషశ్రీచరణ్ మాట్లాడారు. పెనుకొండ మండలం దుద్దేబండ పంచాయతీలోని చంద్రగిరి గ్రామంలో పొగాకు రామచంద్ర, వైసిపి మండల కన్వీనర్ నాగలూరుబాబు, సింగిల్‌విండో అధ్యక్షులు సల్లా సూర్యప్రకాష్‌రెడ్డి, ఎంపిపి గీతా రామ్మోహన్‌రెడ్డి, సర్పంచి గౌతమి శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కేక్ కట్ చేశారు. పెనుకొండ పట్టణంలోని మడకశిర రోడ్డులో వైఎస్ విగ్రహానికి పూలమాల వేసి, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిపి గీతా రామ్మోహన్‌రెడ్డి, నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ ఉమర్ ఫరూక్ ఖాన్, మండల కన్వీనర్ నాగులూరు బాబు, కౌన్సిలర్లు రఘునాథ్‌రెడ్డి, బోయ బాబు, మారుతి, ఫరీద్, శ్రీరాములు, భాస్కర్ నాయక్, రామాంజనేయులు, శేషాద్రి పాల్గొన్నారు. పెనుకొండ పట్టణంలోని దర్గా సర్కిల్‌లో వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి, కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో పొగాకు రామచంద్ర, కౌన్సిలర్ పుష్పం సుధాకర్‌రెడ్డి, టౌన్ కన్వీనర్ బోయ నరసింహా, నల్లపురెడ్డి కృష్ణారెడ్డి, కౌన్సిలర్ తయూబ్ పాల్గొన్నారు. రొద్దంలో వైసిపి మండల కన్వీనర్ తిమ్మయ్య, ఎంపిపి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పద్మ భర్త అక్కులప్ప, వైస్ ఎంపిపి ఆంజనరెడ్డి, రావిశేఖర్‌రెడ్డి, పెనుకొండ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కలిపి శ్రీనివాసులు, సర్పంచులు రామంజి, క్రిష్టప్ప, గంగాధర్, నాయకులు నరేంద్ర, ఎం.నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.